# సుందర సూర్యగ్రహణం

నిశ్చల నిర్వికల్ప సమాధిలో కూర్చుని వుండిన్నీ తేజఃప్రభలతో వెలుగొంది పోయే ఒక కేంద్రబింబం చుట్టూ, ఎవరి మానాన వారు, వారివారి నిర్దిష్ట కక్ష్యలలో నిర్ణీత వ్యావృత్తులతో పరిభ్రమించుకుపోయే అన్ని గ్రహాలకూ ఒకే ఒక్కసారి సూర్యగ్రహణం సంప్రాప్తమయ్యింది. ఒక గంటా రోజూ కాదు...నాలుగు నిండు రోజులు!

మాకు మతులు పోయాయి. మండు వేసంగిలో మిట్టమధ్యాహ్నంవేళ తారుగోడ్డు ముఖ్య మెయిన్ రోడ్డులో తడుముకులాడుకుంటూపోయే గ్రుడ్డివాడిగతి పట్టింది మాకు.

మా శ్రీమంతుడు మాయమైపోయాడు.

"యేదేనా యాక్సిడెంటయ్ పోలేదు గదా?" అన్నారు ఏక కంఠంతో రాహుకేతువులు: రైల్వే ఉద్యోగస్తులు; ఒక వారం పగలూ ఒక వారం రాత్రీ వీరికి. ఎక్కువ మాట్లాడరు. ఉండీ లేనట్టే ఏ వ్యవహారంలోనూ ఆర్భాటాలతో కలగజేసుకోరు. కాని ప్రతివాడి గొడవా వారి ఆంతరంగిక విషయంగా చూసుకుని మథనపడే భావుకులు.

ఆ ప్రశ్న మిగిలిన గ్రహాలకి అందంగానూ సమంజసంగానూ తోచలేదు సరికదా, పేరుకు తగ్గట్టు ఇద్దరికీ ఒకే ఆలోచన రావడం వెగటు కూడా కలిగించింది.

"ఐతే యామైనట్టు?" క్రాఫింగు ఎగరేసుకుంటూ అడిగేడు బుధుడు...ఇంకా స్కూలు ఫైనలు క్లాసుతో తన్నుకు ఛస్తున్న కుర్రవెధవ! "కాలవల్లో గాని క్రిష్ణలో గాని...?"

"ఇలాటి పాడు ఆలోచన్లు దాపరిస్తున్నా యేమ్రా? వాణ్ణి బతికి బాగుండనియ్యవేంటి?" ఆరిపోయిన బీడీని వెలిగిస్తూ ఉరిమేడు శనిశాస్త్రి.

పై ముగ్గురూ ఖిన్నులయ్యేరు. పుస్తకాలు చ్చుకుని వీధులోకి జారిపోయాడు బుధుడు. వాడిదంతా ఆదోలోకం. తుపాకి దెబ్బకి తగలని పగలు. హోటలు భోజనం ఎప్పుడు చేస్తాడో. రాత్రిళ్ళు తొమ్మిదింటికి టీ సేవించి చదువుకోవాలంటూ పైడాబా మీదికి చేరి నిద్రపోతాడు. శ్రీమంతుడితో రాసుకు తిరిగేవాడు. వీణ్ణో చంటిపిల్లాడిని చేసుకుని వాడు ఆడించేవాడు.

మా కూటానికల్లా కొంతబరువు కలవాడూ గంటలతరబడి సైకిలుమీద తిరగగల శక్తి సామర్థ్యాలుగలవాడూ కుజుడు. పోస్టలు డిపార్టుమెంటు పేరుమీద అటు పోలీసు డిపార్టుమెంటులో కూడా పలుకుబడి సంపాదించుకున్నవాడు. ఒక అద్దె సైకిలు పుచ్చుకుని అన్వేషణకు బయలుదేరేడు మరొక్కసారి. పగటిపూట నిద్రచెయ్యవలసిన కేతువు కూడా వెళ్ళిపోయాడు - పడమటిదిక్కుకు.

* * *

అనగా అనగా సుమారు ఆరునెలల్రితం, ఒకరోజు సాయంత్రం మేమంతా డాలీ పార్కులోకి షికారు వెళ్ళేం. అప్పటికి మేమెనిమిదేగ్రహాలం భూదేవితో కలుపుకుని. ఏదో చెప్పరాని వ్యథతోటే రోజులు నెట్టుకుంటూ సుమారు సంవత్సరంనుంచి సౌరకుటుంబంలా సత్యనారాయణపురంలో ఒక మూడుగదులకొంప తీసుకుని వుంటున్నాం. టైపుమేస్టారైనకనీ, ప్రైవేటు మేస్టారు (గురు) నైన నేనూ మినహాయించి మిగిలినవారంతా బ్రహ్మచారులు.

## 'జీవనప్రభాత'

ఎవ్వరూ లేనిచోటుకోసం గాలిస్తూ పార్కు చిట్టచివరకు వెళ్లిపోయాము. అక్కడ, ఎవరూ లేనికారణం చేతనే కాబోలు - ఒకవ్యక్తి ఏకాంతసేవ చేస్తున్నాడు.

జామి పండు శరీరం, సగం మాసివున్న మల్లు లాల్చీ పైజామాలు, ఎగదువ్వడు క్రాఫింగు: నీరెండసహాయంతో అతనిజుట్టు రాగి కాంతినిస్తోంది. ఏకాగ్రతతో, నిమీలిత నేత్రాలతో దగ్గరలోవున్న గడ్డిపరకల కణాలను లెక్కపెట్టుతున్నట్లున్నాడు -

ఆవ్యక్తి ఏకాంతసేవను పాడుచెయ్యడ మిష్టంలేక, ఇక గత్యంతరంలేక, అతని వెనకాలనే అతన్నే పరమావధిచేసుకుని అర్ధచంద్రాకృతిలో కూర్చున్నాం కొంతసేపు.

వ్రతం, నియమం పట్టగలమే కాని పాటించడం బహుకష్టం. మాలో ఎవడో దగ్గేడు. పరిశీలిస్తున్న వస్తువునుంచి అతనిదృష్టీ, అతనిమీద నున్న మాదృష్టి - అన్నీ చెదిరిపోయాయి.

చెదురుతో వెనక్కు కలయచూశాడు. ఒక్క అరనిముషంలో మా అందరికీ సరిపోయే చిరునవ్వందించేడు. మళ్లీ తన సమాధివేపు మళ్లిపోయాడు.

కొంతసేపటికి అతన్ని కేంద్రంగా చేసుకుని వలయాకారంలో కూర్చుండిపోయాము. కోటవచ్చేటట్లుండే అతని సన్నని ముక్కు, పలచటి పెదవులు, తీర్చి దిద్దిన కనుబొమలు, చిన్నవైనా లోతైన మెరిసే కళ్లు, చదునైన పసిపాపబుగ్గలు... మా అందరి హృదయాలలోనూ అద్దుకుపోయాయి. సన్నని పొడుగాటి వేళ్లతో, మా చూపుల తాకిడికి కొంత అలసట చెందుతూ, ఒక ఈనెపుల్లతో పచ్చగడ్డి రెక్కలను కదలించసాగేడు. అతని ధ్యేయవస్తువు ఏమిటా అనే ఆసక్తితో ముందుకు వంగేడు బుధుడు. దొంతర్లు దొంతర్లుగా సిగ్గుపడిపోయి, చిరునవ్వుతో ధైర్యం తెచ్చుకుని అతడు మా అందరి కళ్ళలోకి తాపీగా చూడ నారంభించేడు - ఒక చిన్నారి చిన్న చెవలపిల్లి వలె!

అదే నవ్వుతో గాలిలో కరిగిపోయే కంఠంతో ప్రసంగించసాగేడు - అంటే, ఉపన్యాసధోరణిలో కాదు...అంతా పొడి మాటలలో.

అతని హృదయాన్నాకర్షించినవీ ఏకాగ్రతను ఇందాకటినుంచీ నిలబెట్టినవీ-గడ్డిలో మసలుతున్న చిన్నచిన్న నల్లని చీమలు!

వాటి అలవాట్లను గురించి, కార్యక్రమాలను గురించి, ప్రణయ కలాపాలను గురించి మాకు వివరించేడు. ఒకళ్ళ తర్వాత ఒకళ్ళంగా ఆ చీమలను అతను కూర్చున్న స్థానంనుంచి, అతని దృష్టిని ఎరువు తీసుకుని పరిశీలించేము.

చీమలు కనపడకుండా చీకటి వచ్చింది. అక్కడ దీపం లేదు. ఎక్కడో రోడ్డుమీది దీపం సహాయంతో నే, మరి కొంతసేపతన్ని చూసి చూసి, మాలో కొందరికి డ్యూటీలకి టైమవుతుండడం మూలాన్ని సెలవుతీసుకుని వెళ్లిపోయాము.

ఆ రాత్రంతా అతన్ని గురించే చర్చించుకున్నాం. హృదయంలో ప్రతిధ్వనించే అతని చిరునవ్వు, జోకొట్టే అతని కంఠ

96"×54"
కాశ్మీర్ శాలువ
ధర రు. 2-8-0.
వెంటనే వ్రాయండి.
GENERAL SUPPLY Co.,
(A. P. M.) Lal Kuan Delhi

# ★ సుందర సూర్యగ్రహణం ★

పూర్వం మనిషిని లాలించే అతని కళ్ళ నీలిమ ...ఇవే మా కథావస్తువులు.

ఉదయం ఏడుగంటలయింది. మేమంతా యథావిధిగా తయారయి వెళ్ళబోతున్నాము. వీధి వాకిట్లో నిన్నటి మా మిత్రుడు స్వంత చిరునవ్వుతో సహా ప్రత్యక్షమయ్యాడు.

"మీకోసం తెల్లారగట్లనించి ఊరంతా తిరుగుతున్నా -" అని భూమిక చదివేడు.

అది కూడా మా కనవసరమే ... మా నిండుహృదయాలు అతనికోసం ఎదురుచూస్తున్నాయి. అతన్ని లోనికి ఆహ్వానించేం. పనిమనిషి భూదేవమ్మద్వారా హోటల్నుంచి సరుకులు తెప్పించి అతిథి మర్యాదలు జరిగించేము.

ఒకొక్కళ్ళమే లేవబోతున్నాం—

"అంతా వెళ్ళిపోతున్నారా?" దిగాలుగా అడిగేడు.

పగటివారం గడుపుతున్న రాహువు: "నే నుండిపోతానండి ... ఎవరి పనులకు వాళ్ళొస్తూవుంటారు..." అన్నాడు.

ఇంతలోనూ బుధు డందుకుని: "పదింటిక్కడా నాకు క్లాసులు" అన్నాడు.

* * *

ఆవిధంగా అతను మాలో ప్రవేశించాడు. మాలోనే వుండిపోయాడు. మా అందరి మంచిచెడ్డలూ తోడుక్కునేవాడు. ఎవరి పక్క బాగుంటే దానిమీద పవ్వళించేవాడు. మా అందరి జేబుల పర్సులూ వాడుకునేవాడు. నీటుగా శుభ్రంగా వుండే వస్తువను గాని తాకేవాడు కాదు. చవకబారు వస్తువుకేసి చూపుకూడా పోనిచ్చేవాడు కాదు.

రోజుకు రెండుసార్లు వేణ్ణీళ్ళ స్నానం చేసేవాడు. డజనుసార్లు ముఖాన్నీ, చేతులనీ వేళ్ళనీ జుట్టునీ సాఫు చేసేవాడు.

చదువుకున్నవాడే. అందంగా చక్కని పుస్తకాల్ని చేతుల కలంకరించేవాడు. చదివినట్లు మాత్రం కనపడేవాడు కాదు.

మాలో సిగరెట్లు కాల్చేవారు ఇద్దరో ముగ్గురో వుంటే—అతనికోసమని అందరం గోల్డుఫ్లేక్ పెట్టెలు కొనేవాళ్ళం. సాయంత్రం ఇంటికి చేరే ముందు ఏ పండో కాయో పెద్దవాళ్ళమిద్దరమూ తప్పకుండా అతనికోసం తెచ్చేవాళ్ళం.

మాలో ఎవరికివారికి విచారాలున్నాయి, బాంధవ్యాలున్నాయి, ఇబ్బందులున్నాయి. మా దైనందిన వ్యవహారాలలో చిన్న చిరాకులతో, బరువెక్కిన హృదయాలతో, ప్రపంచంమీద బయలుదేరిన విప్లవాగ్నితో లాడ్జికి వచ్చేసరికి, మందహాసంతో అతను ముత్యాల్ని పల్కరించేవాడు. అతని సమీపంలో అర నిమిషంలో అన్నీ మరచిపోయి తేలికపడేవాళ్ళం.

సామాన్య సాంఘిక బాధ్యతల నన్నిటినీ అధిగమించి చిదానందంతోనూ చిద్విలాసంతోనూ అనవరతం ఊహావిహారం చేసే అతనికి శ్రీమంతుడని నామకరణం చేసుకున్నాం.

ఆ పేరుతోనే అతన్ని పిలిచేవాళ్ళం.

వాడసలి పేరేమిటో, ఏ వూరో, ఎందుకు ఎప్పుడు ఎలాగ ఈవూరు వచ్చేడో మాకు తెలియదు. అడగవలసిన అవసరము ఎప్పుడూ ఎవ్వరికీ కలగలేదు.

ఈనాటికి నాలుగు రోజులయ్యింది మా శ్రీమంతుడు మాయమయ్యి. పారిపోయాడనడానికి వీలు లేదు. ఎవరితోనన్నా లేచిపోయాడా? ఎవరన్నా లేవదీసుకుపోయారా?.. అంతటి నీచబుద్ధులు లేవాతనికి. ఏ కాలవలోనన్నా పడిపోయాడా అందామంటే—అంతటి అవసరమూ లేదు; అటువంటి పనికి కావలసిన ధైర్యమూ స్థోమతా వున్నవాడు కాదు—

తిండీ నిద్రలూ మానుకుని విజయవాడ పట్టణమంతా గాలించాము...

శ్రీమంతుడు మా కుటుంబానికి వెలుగు. వాడిని చూసుకుంటూ వాడి చుట్టూ తిరుగుతూ మామా బతుకులు వెటుకుపోయే మా గతులు నిలచిపోయాయి. మా అందరి హృదయాలనుంచీ పొంగి పొరలే కవిత్వ సంగీతం వాడు!

మా అందరి ఆశయాలకూ స్వరూపం. మాకు వాడి జీవితం ఒక ఆదర్శం.

అటువంటి మా శ్రీమంతుడికి - మహా బలగపు సూర్యుడికి... ఒక దీర్ఘగ్రహణం పట్టింది...

ఏదో పరిపరివిధాల ఆరు నెలల చరిత్రా నెమరు వేసుకుంటూ గదిలో కూర్చుండిపోయాను. అద్దె సైకిల్తోటి కుజుడు, వాడి వెనకాలే కేతువూ తిరిగి వచ్చేరు...

గోతుల్లో కాలవల్లో నదిలో ఎక్కడా విచిత్రమైన శవమూ తేలలేదు. పోలీసువారికి రిపోర్టు మూలకంగా గాని, పురజనులలో అనధికారంగా గాని - హత్యలు, ఆత్మహత్యలు, బలాత్కారాలు, అఘాయిత్యాలు, ప్రమాదాలు ... వగైరా ఏమీ, అదేమి కర్మమో గాని, వారంరోజులు ఈ మధ్య బెజవాడలో జరగనేలేదుట. ఇదే మాదిరి పరిస్థితి ఇంకొక్క వారంరోజులు నిలపడివుంటే, పోలీసువారి హోదాలకూ, సిబ్బందికీ కూడా ముప్పు రావచ్చునట...

బస్సులవాళ్లు, కార్మిక సంఘాలు, రిక్షా నాయకులు చివరకి వీధి వీధికీ నాల్గు కేంద్రాలుగా పనిచేసే కిళ్ళీపాపులవారు .. మా యిద్దరి ప్రతినిధుల నిశిత పరిశీలనకూ గురిఅయ్యారుట. చివరకి, నిస్పృహతో కుజు డన్నాడు:

"పోలీస్ స్టేషన్లో నవ్వులపాలయిపోయాను. ఏవూరు - ఏం చేస్తాడు - ఏం పేరు - తండ్రిపేరు...వీటికి ఒకదానికీ మన దగ్గిర సమాధానం లేకపోయె! గుపెప్పగించా ...ఇనస్పెక్టరు ఫ్రెండయిపోయేడు గాని, లేకుంటే నన్ను పిచ్చాసుపత్రికి సాగనంపించేవాడు—"

క్లాసునుంచి పారిపోయొచ్చిన బుధుడు వెల్లికిలా పడుకుని దూలాలు లెక్కపెడుతున్నాడు. వాడు వచ్చి మంచినీళ్ళుకూడా తాగడంలేదు.

మరి కొంత సేపయ్యేసరికి బలగమంతా ఇంటికి వచ్చేసింది: పనులు ఎగవేసి!

"అసలీ మధ్య కొంచెం సరాసరి చిత్రగిస్తున్నట్లు కనపడేవాడు!" అన్నాడు శుక్రుడు, మెలకన్ను తీక్షణంగా పెడుతూ.

ఇతను సగమూ, శని ఒకపావూ జ్యోతిశ్శాస్త్రపారంగతులు.

మాలో కొంచెమో గొప్పో ప్రణయ కావ్యాలు చదివినవారు చంద్రుడూ, బృహస్పతినైన నేనూ. ఏకావ్య సంపర్కమూ అక్కరలేకుండానే కాస్తోకూస్తో ప్రణయ కలాపాలలో అనుభవం సంపాదించుకున్నవాడు - మెల్లకంటి శుక్రుడు. అవసరం వస్తే, ఇద్దరేసి పెళ్ళాలను గోశాభాగ్యం దృష్ట్యా కట్టుకోవాలి, అని కేవలం ఒక థియరీనిమాత్రం నినదిస్తూవుంటాడు కుజుడు. సర్వసంగపరిత్యాగినంటాడు శని.

శుక్రవదనంమీద కొంత సేపు తర్జనభర్జనలు చెలరేగాయి. విసిగిపోయిన చంద్రుడు కొన్ని సవరణలను ఉపపాదించి తాత్కాలికంగానైనా ఆమోదించవలసిందని సభవారిని ప్రాధేయపడ్డాడు. అతని పూర్తిపాఠ మిది:

"మనవాడు ఏదో ప్రణయకలాపంలో ఇరుక్కుపోయాడు. అసలే ఏకాగ్రత ఎక్కువవున్నవాడు. కాబట్టి ఏ సందులోనో ఏయింటి అరుగుమీదనో తిష్ఠ వేసి ఎదిరింటి గవాక్షానికి కళ్ళూ ప్రాణాలూ అప్పగించి వుంటాడు. అటో ఇటో తేలేవరకూ ఆస్థలంనుంచి వాడిఘటం కదలదు."

అయితే మనమంతా ఒక్కుమ్మడిగా ఆచరించగలిగిన నిర్మాణ కార్యక్రమం ఏది? -

అనే విషయం చర్చిస్తున్నాం ..

ఏదో కొంప మునిగిపోయినట్లు కాళ్ళీడ్చుకుంటూ వంటచేతులతో లోపలకు తోసుకు వచ్చింది భూదేవి. మన స్వంతగృహం పేరు మగవాళ్ళ మవ్వరమూ భరించలేక పనిమనిషినే ఆ పేరిట పిలుచుకుంటూ ఆ [illegible] భక్తి చేసుకుంటున్నాం...

ఒకమూలకూలబడింది. మేమంతా చెవులను రెట్టింపుచేసుకుని ఆమె [illegible] ఆ వేదనంతా వినసాగేము:

"వంటరిగా ఇంట్లో వుంటూవుండి, ఎదిరింటి కేసి మొగమంతా కళ్ళుచేసుకుని గంటల తరబడి కూర్చుండేవాడుట. ఎదిరింటావిడకి

పురుడుపొయ్యడానికి నిత్యం వచ్చిపోతున్న "మంత్రసానమ్మాయి" మనవాడికళ్ళకు గుచ్చుకుంది. తన ముక్కుకు సూటిగా హృదయాన్ని నశింపేడు. నాలుగైదు రోజులు—ఆమె వెనకాతే పడిపోతూ వచ్చాడుట!

నా గుండెలు డిబ్బాగీపావళీమాస్యంటున్నాయి. శనిగాడు ఈస్మరంటున్నాడు. రాహుకేతువులు నిరాకారులయ్యారు. మిగిలిన ముగ్గురూ మాత్రం ఆనందిస్తున్నారు.

ఈ సంగతి యెదిరింటావిడే స్వయంగా చెప్పిందిట.

"ఆ అమ్మాయి యెలా వుంటుంది?" ఇది చంద్ర ప్రశ్న.

నాజూకైనది. పొతి కళ్ళ పిల్ల. నిండైనది. వాల్జడేస్తుంది. పువ్వులెట్టుకుంటుంది. —ఇది సారాంశం.

"పొతి కళ్ళ నాజూకు వాల్జడ పువ్వుల మంత్రసానికో వరోస్ అని వెతకదలిచితే—ఈ బెజవాడలో కొన్ని వందల స్త్రీలెదురవుతారు. మన శ్రీమంతుడ్ని మింగి కూర్చున్న మహాతల్లెవరో మాత్రం పోల్చుకోలేం......ఈరకపు ఉద్యోగం పిల్లలు రెండు వేషాలేస్తూవుంటాగు, అందులో ఒక వేషం పంతులమ్మల్లో కలిసిపోతుంది"—ఇది కుజ వ్యాఖ్యానం. "చివరికి మనలో ఇద్దరు ముగ్గురైనా బలిదానమైపోవచ్చు..." అని కుజ మీమాంస.

కొంతసేపు క్రాస్ పరీక్ష చేసి ఇంకో రెండు మూడు విషయాలు మాత్రం కక్కించగలిగేడు శుక్రుడు. అవి శని విచారంలో నలిగిపోయాయి—"ఎంతటి కొత్త మొహం తీసుకున్నా ఇంతటి పౌడరూ స్నోలు కలిపేసరికి అప్సరచ్ఛాయ అవతరిస్తుంది!" అన్నాడు.

ఈ వర్ణన చాలదు. ఆమె ఇల్లు పేరూ వగైరాలు కావాలి. వీలైతే ముఖ సందర్శన భాగ్యం ఉత్తమోత్తమం.

తగిన హామీనిచ్చి భూదేవి వెళ్ళిపోయింది. ఆమె తిరిగి వచ్చేలోగా చాలా [illegible] నిర్ణయాలు చేసుకున్నాం. మావాడి ముకొమైన మంత్రసాని ఇల్లే మాకు గమ్యం.

అందరికంటే పెద్దవాడూ, పిలక గౌరవం గలవాడు శని. భూదేవిప్రక్కనే నడతాడు. వంద గజాలదూరంలో బుధుడితో నేను. అత్యవసర సంకేతాలు అందచెయ్యడం, వెనక్కూ ముందుకూ పరిగెత్తడంలో బుధుడుపకరిస్తాడు. మాకు వంద గజాల దూరంలో రాహుకేతుయుక్త శుక్ర కుజ చంద్రులు—రెండు జట్లుగా......నడకలు నిర్ణయించుకున్నాం. వాడవలసిన పద జాలాన్ని ఏర్చి కూర్చుకుంటున్నాం.

కిటికీల్లోంచి భూదేవి చింపిరిజుట్టూ, అత్యవసరాన్ని సూచించే మూలుగూ వినపడ్డాయి...

"బాబులూ! వేగం ఈదిలోకిరాండి—"

ఒక్క అంగలో అందరం వీధి అరుగు మీద విరుచుకుపడ్డాం. కుడిచేతివేపు చూపులు పోనిచ్చేం—

వెనకభాగంమాత్రం మాకు కనపడింది. శరీర పువ్వులన్నిటినీ వెదజల్లుతున్న నీలి రంగు వాయిల్ చీర. వంగపండు జాకెట్టు, జడా పువ్వులూ, కాళ్ళకి జోళ్ళు... రెండు గాజుల చేతులు మేము చూస్తుండగానే దేవి సందుమళ్ళింది.

ఎడంవేపు సందులోకి ఉరికేరు బుధ చంద్రులు. విసుగ్గా వెనక్కాలే పడ్డారు శని రాహువులు. ఎక్కడో అక్కడ ఆమె ముఖసందర్శనం చేసుకురావడానికి!

అరగంటకల్లా అందరం సమావేశమయ్యాము. భూదేవి తెచ్చిన వివరాలతో వర్తమానపరిస్థితి ఇది:

పెళ్లికూతురు పేరు "పి. సుమిత్ర" ఇరవై రెండేళ్ళవయస్సని శనిగారి అంచనా. అందమైన, తెలివైన అభిమానం అణకువా వున్న ముఖం. సంస్కారంవున్న మనిషిగా కనపడుతుంది. కొత్తపేటలో మకాం—తల్లితో. లోగడ ఆసుపత్రిలో పనిచేసేది. ఏదో వూరుకు ట్రాన్స్ఫరు అయితే దర్జాగా రాజీనామా ఇచ్చి ఈమధ్యనే డాక్టరు సుగ్రీవ రావు గారిదగ్గర చేరింది.

ఒకవేళ ఈ "మంత్రసాని అమ్మాయినే" మనవాడు వలచివుంటే, ఈ నెలజీతాలందరం చందాలు వేసుకుని ఆర్యమతంలోనో బ్రహ్మమతంలోనో పెళ్ళి చేసేద్దాం...

ఉన్న ఊళ్ళోనే ఉంటాడు. మా అందరిలాగే ఆ అమ్మాయికూడా ఉద్యోగానికి పోయి వస్తూ వుంటుంది. పగలంతా మన దగ్గరా, రాత్రిళ్లు ఆమెదగ్గిరా గడుపుతూ వుంటాడు.

ఈ ప్రేమికు లిద్దరూ మాత్రం అజ్ఞాత జీవితం గడపడం మాకిష్టం లేదు. మా గ్రహబలంవల్ల వాళ్లిద్దర్నీ కలిపేస్తిమా పుణ్యం, పురుషార్థం కలసివస్తాయి. వీలైతే వాళ్ళకో చిన్న వాటా మా ప్రాంతంలోనే ఇప్పించవచ్చు. లేదూ శుక్రుడన్నట్లు "ఈయింట్లో వాళ్ళనేవుంచి, మనమే వాడికోసం వచ్చిపోతూ ఎక్కడెక్కడో సర్దుకుందాం—" ఇది శ్రీకాంతుడికి వివాహసంకల్పం!

* * *

నిర్ణీత కార్యక్రమం ప్రకారం సంజ మసకలవేళకి భూదేవితో శనిశాస్త్రి గమ్యస్థానాన్ని చేరగలిగేడు. సందుమొగలో నిలచిపోయాను నేను. ఎక్కడో దూరంగా వున్న వెనకటి బలగం కనపడుతోంది. బుధుడు ఒక్క గెంతులో ఒకరి వర్తమానాలు ఒకరికి చేరవేశాడు.

చీకటి పడిపోయింది. శని ఎంతకీ ఈవలికి రాడు. కారణం గ్రహించలేకపోయాడు బుధుడు. నే ముందుకు నడిచేను. కళ్ళూ ముక్కూ నోరూ మూసుకు నిలుచున్నాడు శని! నన్ను చూసి వెనక్కు తిరిగేడు. ఆలశ్యానికి కారణం తెలిసుక వెనకాలి పొంగు జలం అంచులమీదవచ్చి పాతికడుగుల దూరంలో నిలిచిపోయింది. భూదేవమ్మ ఎవరింటి ఏ వసారాలోనో లోకాభిరామాయణంలో మునిగిపోయింది.

వేలెట్టి చూపేడు శ్రీమంతుడి ప్రేయసీ నిలయం—

అది సామాన్య పాటకజనం వుండే కొంప. కుక్కలూ కోళ్ళూ పందులూ వీర విహారం చేసే క్షేత్రం. పోలీసు లైన్లలాగున్న సన్నటి పొడుగాటి పెంకుటిళ్ళలో ఒక తడికతో తయారైన వీధి గదిగల ఒకే గది వాటా...ఇరుప్రక్కలా రెండు వైతరిణీ నదులు ఎల్లలు.

"ఇల్లాంటి ఇంటో భస్తే మనవాడుండడు." అని నసుగుతున్నాడూ అప్పుడే వచ్చిన శుక్రుడు.

"వేరే రూమ్ తీసుకోకూడదా—హోటళ్ళల్లో గదులేవా?" అని చంద్ర ప్రశ్న.

ఆవిడింకా ఇంటికి చేరలేదుట—ఆమె తల్లి చావల మార్కెట్టు కెళ్లిందట," శని వాపోవసాగేడు: "మల్లిపువ్వులాంటి మనవాడికి ఈ పుల్లాకు తగిలిందేమిట్రోయ్?"

"అంతా కర్మ—మనకీ సందు భాగోతమేమిటి?" అని శుక్రుడు ఎక్కిరించేడు.

ఇంతలోకే నాకో భయం పట్టుకుంది: "ఇదంతా అలగాజనం వుండేవాడ. సైన్యంలాగున్న మన్ని చూసి ఏ సేనా గోల బయలుదేరొచ్చు..."

ఈ మాటలతో మెల్లమెల్లగా ప్రక్క వీధికి నడుస్తున్నాం. మమ్మల్ని వెతుక్కుంటూ భూదేవి వస్తోంది. ఆగిపోయాం.

"కాస్త చీకటి పడితేనేగాని రాదంట మంత్రసానమ్మాయి...పురుడని చెప్పి నుండి.."

ఇంతలోనూ మమ్మల్ని చూసుకుంటూ టకటక వెడుతున్న ఓ టిఫిన్ క్యారియర్ ఇల్లాలు ఆగి "యేవరు కావాలండీ" అంది సంకోచంతో—

భూదేవి సమాధానమిచ్చింది: "మంత్రసానమ్మాయండి."

ఆవిడ మాకేసి రెండడుగులు వెయ్యబోయింది. ఒకరికి పదిమందన్నట్లు చీకట్లోంచి చింపుకుంటున్న ఆకాశజతల కళ్ళని చూసేసరికి ఆగిపోయింది. ఒక ఇంట్లోంచి వస్తున్న దీపం వెలుతురు ఆమె కుడిచెంపని వెలిగించింది. నా గుండెల్లో శబ్దం బయలుదేరింది.

"ఏ మంత్రసాని? పేరు?—"


అబ్బ! ఓ కేజలుబు...భారము...


అమృతాంజనం వాడితే...


తగ్గిపోయింది!

అమృతాంజనము





# ★ సుందర సూర్యగ్రహణం ★

"సావిత్రమ్మ" అంటున్న శుక్రుణ్ని ఆపి శని అన్నాడు, "సుమిత్రమ్మగారండి..."

"నేనే సుమిత్రని...మీకేం కావాలి?"

మసక వెలుతురులో శనిగారి పిలక ఆమెకి కనపడి కొంత మనోధైర్యాన్ని ప్రసాదించివుంటుంది.

ఆమె ప్రశ్నకి మేమంతా మూగపోయాం. భూదేవి చల్లపడిపోయింది. కంట్రాక్టు ప్రకారం ఆ యింటిదగ్గర ఆ వ్యక్తిని చూపించడంతో ఆమె డ్యూటీ అయిపోయింది.

కంఠం సరిచేసుకుని ఆమె మళ్లీ అంది, "ఎక్కడ కేసు?—ఎవరింటో పురుడు?"

చప్పపడిపోయిన ఆ క్షణాలు గడపడం మాకు మహాకష్టమనిపించింది. రిహార్సలులో గాని, ప్రణాళికలలో గాని అనుకోని సంఘటన ఎదురయ్యింది. వ్యవహారమా అతి సున్నితమైనది.

శనినుంచి వస్తున్న దోక మూలుగు.

తెగించి నే తెరచేను నోరు—

"మాపిల్లాడొకడు తప్పిపోయాడండి—" నా తెలివికి సంతోషించాను.

"పిల్లాడు? అర్రె! పాపం—" సానుభూతి పంచిపెట్టింది. "పొద్దున్న నగాపోతా......ఈ చుట్టుపట్లంతా వెతికేరా? అందర్నీ కనుక్కున్నారా? [illegible]సు రిపోర్టు—"

"నాలుగు రోజు లయ్యిందండి—" భారంగా సాగుతోంది నా మాట—

"నాలుగు రోజులే! అయ్యో...పేరు?"

"శ్రీమంతుడు" ఇది శుక్ర కంఠం.

"బ్రాహ్మలా? ఏ పిల్లాడి సంగతీ నాకు తెలియదే!"

"మాది సత్యనారాయణపురం."

ఆమె నిర్ఘాంతపోయి వింటోంది.

"మీ పురిటికేసు ఇంటి కెదురుగానే మేం వుంట. రోజూ మీరు వెళ్లిపోతూంటే మీ వెనక్కాలే పడిపోయేవాట్ట"...ఇంక కవిత్వ ముపయోగించసాగేను. "ఉత్తి వెర్రిబాగులవాడు – ఏ భోరణి పడితే అదే భోరణి—"

ఆమె తికమకపడుతోంది. కళ్ళతోటి సానుభూతి చూపుతోందనుకుందామన్నా, ఆ చీకట్లో వీలు కలగడం లేదు.

"యెన్నేళ్లవాడు?"

ఒకమూలనుంచి మూల్గేరు – మెల్లిగా— ఎవరో—

"ఇరవై రెండూ – లేక మూడూ—"

ఆమె నిజంగా విస్తుపోయింది. రకరకాల భ్రమలలో పడి తన్నుకుని, తనని తానే సవరించుకుంది –

"యెలా వుంటాడూ?"

"పచ్చదబ్బపండు౦ా– తెల్లలాల్చీ పైజామా ఎగదువ్వడు క్రాఫింగూ..."

ఆమె యథాశక్తి ఒకవంక ఆలోచిస్తోంది.

"ఒకరోజు రైలుగేటుదాకా కూడా మీ వెనక్కాలవచ్చేట్ట –"

ఇప్పటికి మాశనికి ప్రాణవచ్చింది. భోరణి అందుకున్నాడు:

"వాడికి వాలుజడలు, పువ్వులు రంగు, చీరలు అంటె అదోపిచ్చసరదా – కొంచెం అయోమయం మనిషి. ... ఒకవేళ మా పిల్లాడు మీ వెనకాలనే మీయింటిదాకా వస్తే, ఎవరబ్బాయోపాపం అని ఇక్కడగాని మీ తెరిగినవా రెవరింటోగాని అక్కే పెట్టేరేమోనని –"

మా సీరియస్ వాలకాలు చూస్తున్న ఆమె చల్లపడిపోయింది. వెర్రి అనుమానాలకు ఆస్కారం లేదు. మా వెనక్కాలెక్కడో సందు మళ్లుతున్న మోటారులైట్లు ఆమెను రెండు క్షణాలు వెలిగించేయి. వయస్సులో మధ్యాహ్నంనుంచి ఓ ఎనిమిదేళ్లు యెదిగింది. ముఖం బాగబారి మాటుతనాన్ని బయలుపెడుతోంది. కళ్ళకాటుక బండ తేరినా ఆమెకు అందమే ఇస్తున్నది. కళకళపడుతోంది. నీరసపడుతూ విసుగుతో నిలతొక్కుకుంటోంది.

– "నావెనక్కాల ఏ పిల్లాడు రావడం చూల్లేదండీ...నే తిన్నగా ఇంటికూడా రాను, ఆస్పత్రికెళ్ళి కేసులుమీద తిరుగుతూ వుండిపోతా ... ఇంతదూరం అందులో రెండుమూడేళ్ల పిల్లాడు –"

– మా శనికంఠం కీచులో ఉచ్ఛస్థాయికి వెళ్లసాగింది:

– "రెండుమూడేళ్లేవిటమ్మా ఖర్మ ...! ఇరవై రెండేళ్లు. నవమన్మధుడులాగుంటాడు"

– "అంటే – అంటే –" ఆవిడ కంఠం ఎక్కడో నొక్కుబడిపోయింది. ఇటూ అటూ దిక్కులు చూసింది.

– "మరి తల్లీ – మరే –"

– కొంచెం వణుకుతున్న తీవ్రస్వరంతో తాపీగా అంది:

– "యెవరో ఆయన నా వెనక్కాలే పడి వచ్చారని –"

– "అమాయకుడని చెపుతున్నాంగా –"

– "ఒకవేళ నాయింటో గాని ఇంకో యింటో గాని ఆయన్నట్టి పెట్టుకున్నానేమో కనుక్కుందామని మీరొచ్చేరు. ఒక్క మాట చెపుతున్నా వినండి. ఈమధ్య నా వెనక్కా లెవ్వరూ పడి అంతవరకూ రాలేదు. అనేకమంది వెనక్కాల పడుతూనే వుంటారు. అందులో అమాయకులూ వుండొచ్చు నవమన్మధులూ వొండొచ్చు. ఓ వేళ నా యిష్టం మీదొచ్చిన వాడి విషయం మీదగ్గిర చెప్పొకుంటానా?" మా

అందరి మొహాలకేసీ అంత చీకట్లోనూ తీక్షణంగా చూసింది. "క్షమించండి... నే నింక కూడొండుకోవాలి—"

ఆమె వెళ్ళిపోతోంటే, వెనక (వేలాడుతున్న ఆమె జడ మమ్మల్ని వెక్కిరించింది.

*　　　*　　　*

మేమంతా పగిలిపోయిన గుండెలతో ఊగిసలాడుకుంటూ ఎప్పుడో ఇల్లుజేరాము. వీధి తలుపు చేర్లావేసివుంది. లోపలకుపోయి లైటు వేసేసరికి—

మా (శీమంతుడు నా పక్క మీద హాయిగా నిద్రపోతున్నాడు—కళ్ళజోడుతోటీ కాళ్ళజోడుతోటీ. మాటలేక ఒకరినొకరం చూసుకుంటూ నిలబడిపోయాం.

వాడికి మెలకువ వచ్చింది. అందర్నీ చిరునవ్వుతో పలకరించేడు. "టైమెంత?"

బుద్ధుడు తేరుకుని సమాధాన మిచ్చేడు: "పదిన్నర"—

మంచంమీదనించి లేచి వళ్ళు విరుచుకుంటూ—"యా మైపోయార్రా ఇంత సేపు? తలుపు తెరిచివుంది. చూసి చూసి విసుగెత్తి నిద్రపోయా—"

వెయ్యి ప్రశ్నలతో వాడి చుట్టూ మూగేము.

ఒక లఘు ఉపన్యాసం మందహాసంతో అందించేడు.

"మీ అందరి కన్ర్గాట్యులేషన్సూ అందుకుంటున్నా. మీ రెవ్వరూ దగ్గరలేకుండా జరిగిపోయినందుకు విచారిస్తున్నా. మూడుగోజులయ్యింది - నా వివాహమయ్యి ... కంగారుపడకండి వ్యవధిలేకపోయింది. క్షణం దాటితే మించిపోయే పరిస్థితులు వొచ్చేయ్...

"రేపు ఉదయం ఎనిమిది గంటలకి మా న్యూతన దంపతులం ఈ సౌరకుటుంబానికి ఆతిథ్యమిస్తాం..మధ్యాహ్నం భోజనాలు.. ఆ కొలెండరుకి ఎడ్రెస్సు వగైరాలు తగిలించా...ఆలస్యమైపోయింది. అందాకొ శెలవ్..."

*　　　*　　　*

ఉత్సాహంలో ఒకటికి రెండుసార్లు కాఫీలు సేవించి, అలవాటులేని వాళ్ళతో సహా సిగరెట్లమీద సిగరెట్లు పీలుస్తూ అంతా నీటుగా తయారయ్యి బయలుదేరాము. చిరునామాలూ గిరునామాలూ ఇవ్వలేదు మావాడు. సత్యనారాయణపురంనుంచి బందరురోడ్డు చివరవరకూ ఉన్న విజయవాడ పటాన్నీ అందులో మేం నడవవలసిన రూటునీ చిత్రించేడు - ఎక్కడ మళ్ళాలో ఏ యింటిదగ్గర ఆగాలో అక్కడి గురు తేమిటో, ఏ గేట్లోంచి, పువ్వుల మొక్కల ప్రక్కనించీ వెళ్ళి వరండా చేరాలో—

వరండాలో అడుగు పెట్టేసరికి లోపలి గడియారం ఎనిమిది గంటలు కొడుతోంది. వాకిలి తెర తొలగించుకుని ఒక ఖటావ్ వాయిల్ ముగ్ధ పాండ్స్ సౌకుమార్యంతో, మెక్లిన్ చిరునవ్వుతో, బాటాజోళ్ళ టకటకలతో మాకు ఎదురుసన్నాహం చేసింది.

ఈమె మా అందరికీ మరదలుపిల్ల అయి వుంటవచ్చు. కోటవలెనున్న ఒక లక్షాధికారి భవంతిలోనే పాగా వేశాడు మా (శీమంతుడు. ఈపిల్ల అప్పగారే మావాడి (శీమతి అయితే - వాడి కలలు ఫలించినట్లే.

మా హృదయాల సంతృప్తి (డాయింగు రూములోని కుర్చీల నలంకరించింది. ఒక్క క్షణంలో మీ (ఫెండ్ వస్తారు—" అని అతి నాజూకుగా సందేశం చెప్పి కరిగిపోయింది.

మరి కొస్తసేపటికామె (ప్రత్యక్షమయ్యి మమ్మల్ని లోపలకు నడిపించింది పెద్ద హాలులోంచి కుడిచేతి వరండామీదికి. పెద్ద టేబిల్. ఆంగ్లపద్ధతిలో కుర్చీలు చుట్టూ పేర్చివున్నాయి. ఒకవంక పూలమొక్కల కుండీలు. దర్వాజాలకు కర్టెన్లు. తూర్పు వేపున భార్యాభర్తలకు కేటాయింపబడిన రెండు కుర్చీలు. బల్లమీద రకరకాల తినుబండారాలు వేడి పొగలతో నిండుతున్నాయి. అంతా చకచక జరిగిపోతోంది సినీమా స్వయంవరంవలె...

మావాడు మెరపు తీగలాగ వచ్చేడు. కేటాయించబడిన ఒక కుర్చీలో అతి లేలికగా కూర్చున్నాడు—

"యేదిరా నీ (శీమతి" అనబోతున్నా—

"వొస్తోంది—" అన్నాడు.

ఇంకొకటి ఖటావ్ యువతి పనిదాని చేత కాఫీ కెటిల్లు దింపించి వెళ్ళిపోతోంది. ఆమె (ప్రసక్తే లేనట్లు తీరుబడిగా మాఅందరికేసీ చూస్తూ మావాడు అందుకున్నాడు: కొంతసేపు మమ్మల్ని వేధించుకు తింటేగాని తన పెళ్ళాం పూర్తి పరిచయం మాకు కలిగించేటట్లు లేడు!

"భార్య అంటే మంత్రి - రక్షకురాలు - రంభ - శక్తి.....వగైరా వగైరా అన్నీ మీ రెరుగుదురు. అటువంటి సర్వలక్షణసంపన్నురాలికోసం (ప్రతి యువకుడూ కలలు కంటూ వుంటాడు. పూజలు చేస్తాడు. కృషిలో ఉరకమన్నా సంసిద్ధపడతాడు. కొని, అటువంటి స్త్రీలు అరుదు..."

గట్టిగా ఏ ఒక్క విషయంమీదా పొడి మాటలు తప్పిస్తే అని యెరగని మా (శీమంతుడు ఏకబిగిని ఉపన్యసిస్తున్నాడు. వాడి కంఠానికి వుండే మార్దవానికి తోడు గంభీరత కూడా వచ్చిపడింది...

"కోటికి ఒక్కరుండడమే కష్టం అటువంటి స్త్రీ దొరకడం పురుషుడి పూర్వజన్మ సుకృతం ... ఎన్నో పుణ్యాలు చేసుకున్న ఆయుష్మంతుణ్ణి నేను! నా కలలన్నీ ఫలించేటట్లు, ఊహలన్నీ అనంతవిశ్వాంతరాళంలో (ప్రతిధ్వనించేటట్లు, నా బాధాతప్త హృదయానికి శీతలమందాకినీ స్నానమిచ్చినట్లు... వెయ్యేందుకు? - ఈ జన్మచరితార్థతనందుకు ఉత్తేజితం చేసే స్త్రీరత్నం నాకు లభ్యమయ్యింది..."

అంటూ పెద్దపోజు పెట్టిలేచి నిలబడ్డాడు. వాడివెనకాల కర్టెను తొలగించుకుని పూలమాలాహస్తఅయి ఇందాకటి యువతి ప్రవేశించింది. శనిగాడి చిరునవ్వు చూపు నన్ను దూసుకుపోయింది. ఆమె కొంచెం వెనకగా తప్పుకుని అవనతవదనయై నిల్చుంది.

మావాడు మళ్ళీ అందుకున్నాడు ఉపన్యాసం ... నా (ప్రక్కనున్న చంద్రుడు నన్నొక్కసారి గిల్లేడు. 'ఊఁ కానిద్దూ - వాడిష్టమొచ్చినంత టైము తీసుకోనియ్యి' అనే తలపూపులోనే లేచి నిలబడ్డాను - ఆవిడగౌరవార్థం. మావాళ్ళంతాకూడా సగౌరవంగా లేచి నిలబడ్డారు.

"(ప్రథమదర్శనంలోనే నాలోని నరాలన్నీ (ప్రేమగీతం పాడసాగేయి. వెంటనే ఆమెకు నివేదించుకున్నా. ఆరు నిండు నెలలు ఆమె నన్ను పరీక్షించింది..." అంటూ తన విరహజీవితం మాధుర్య గడపిన దినాలుగా స్మృతికి తెచ్చేడు. "నా తపస్సు ఫలించింది. చివరకు, నాల్గురోజులక్రితం - ఆమె నన్ననుగ్రహించింది..."

ఈసరికి వెనకాలి కర్టెను మళ్ళీ కదలసాగింది.

"ఆమె నా అదృష్టదేవత -"

నాకళ్ళను నేనే నమ్మలేకపోతున్నాను. ఇంకో యువతి ముందుకు వచ్చింది - ఇంకో పూలమాలతో. నిజంగా అదృష్టదేవతే! ఖటావ్ యువతికంటే ఎంతో అపురూప రూపవతీ (ప్రౌఢా అయినకన్య. లేతనారింజ రంగు సిల్కుచీరకు గులాబీపువ్వుల జాకె

(34 వ పేజీ చూడండి)

15 జ్యూయల్సు రిస్టువాచి రు. 5/-



ఇది 15 జూయల్సు రిస్టువాచి. అందానికిగట్టికి 15 సం॥లు గ్యారంటీ దీనితో ఒక పౌంటెన్ కలం ఇవ్వబడును ఖరీదు రు. 5/-లు. వెంటనే ఆర్డరు ఇవ్వండి.

SWISS WATCH SUPPLIERS
(A P M) Lal Kuam, Delhi

ప్రసిద్ధమైన నంజనగూడు పండ్లపొడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు

| | |
|---|---|
| కాస్మస్ | కస్తూరి మాత్రలు...డిపా 0-8-0 |
| కర్జక్ | గోరోజన మాత్రలు... 0-8-0 |
| బాలక్స్ | శరవనముగుళికా మాత్రలు... 0-8-0 |

మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1, విజయవాడ.

# ధర్మపత్నీ సమేతస్య...

ఇంక అతను అక్కడ ఉండలేక పోయాడు. అనుకున్నదానికంటె ముందుగానే ప్రయాణం అయ్యాడు. గుమ్మం దాటబోతుంటే వెనకాలనుంచి వినిపించింది:

"వెళ్లిపోతున్నట్టున్నాడు. పసుపు కుంకం అవీ యిచ్చారా వాడికి." కిలకిలలు వినిపించి వెనక్కి చూశాడు. వరసకి మరదలైన ఒక యువతి కొంటె నవ్వుతో అంటోంది. "అవును, మరి ఆవిడని తీసుకురాలేదుకదూ! అందుకని యిదైనా పట్టుకెళ్లి యియ్యి." ఏం చెయ్యలేక తను కూడా నవ్వాడు.

హాలు దాటి వెళుతోంటే ప్రక్కగదిలోంచి వినిపించింది పురోహితుడిగారి గంభీరస్వరం "...ధర్మపత్నీ సమేతస్య.... మము...కరిష్యామి." ★

# సుందర సూర్యగ్రహణం

(27 వ పేజీ తరువాయి)

ట్టుకూడా తన బంగారువన్నె శరీర కాంతితో నీరెండ కుబాళింపు ఇవ్వసాగింది. "మేమిద్దరమూ మీ అందరి ఆశీర్వచనాలకూ ఎదురుచూస్తున్నాం" అని ముగించేడు మా వాడు.

ఆ అమ్మాయి మావాడికి కొంచెం ఎడం చేతి వేపు మళ్ళీ నిలుచుంది. బరువుతీరిన నిశ్వాసలు మా అందరినించీ వెడలేయి.

మావాడు ఇంకా నిలబడే వున్నాడు - పరిగయవాక్యాలు అందుకోలేదు. నే వాడి వేపు తీవ్రంగా చూశాను. ఇంకా ఎవరి రాకకో వాడెదురుచూస్తున్నట్లున్నాడు.

నిశ్శబ్దాన్ని ఛేదించుకుంటూ లోన గదిలో జోళ్ళ చప్పుడయ్యింది. కర్టెను సందుల్లోంచి ఒక క్షీరాబ్ధి ఝరీఅంచు గోచరమయ్యింది. తల సవరించుకుంటున్న గాజుల సవ్వడి వినిపించింది. నన్ను ఒక ఆత్రుత, ఒక ఉత్సాహం, ఒక ఆశ్చర్యం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఆ తెర వెనకాల "కలదు సత్యభామ!" సినీమా ఫక్కీలో ప్రవేశపెడుతున్నాడు తన భార్యను. "అంతకంతకు అధికమా రుచుల" అన్న వైష్ణవ సాంప్రదాయపు విందువలె మా కళ్లకూ, మనస్సుకూ ఆతిథ్యమిస్తూ, తన భార్యయొక్క రూపసౌందర్యాల ఘనతను ఒక్కొక్కమెట్టే అంతరిక్షాని కెక్కిస్తున్నాడు.

ముందు వచ్చిన యువతులిద్దరూ కేవలం ద్వారపాలక సుందరులే అనే సంగతి మావాళ్లందరికీ గ్రహింపయిన సంగతి వాళ్ల ముఖారవిందాలే చెపుతున్నాయి. శ్రీమంతుడి కవితాహృదయాన్ని శనిశాస్త్రి అమోఘంగా ఆనందిస్తున్నాడు.

నిశ్శబ్దం కొంపముంచేస్తోంది.

మళ్ళీ నేపథ్యాన జోళ్ల చప్పుడు... గాజుల చప్పుడుతో తెర తొలగింది... అంతే...ఒక స్వరూపం ... ఒక పర్వతవర్తని...కదిలి ముందుకువచ్చింది...మావాడి ప్రక్కను నిలిచింది - అందింపబడిన మాలలతో ఒకరినొకరు అలంకరించుకుంటున్నారు—

నాకు కడుపులో పేగులు మెలిపడసాగేయి. కళ్లు చీకట్లు కమ్ముతున్నాయి. మావాడు ఆప్యాయతతో ఒక గవిడిగెడ మెడమీద చెయ్యివేసి ఫోటో దిగుతున్నట్లవుతోంది...

ఏదో పుష్పవర్షం కురిసింది. చప్పట్లు వినపడుతున్నాయి. నాకు చైతన్యం తిరిగి వస్తోంది.

మా గ్రహపెద్ద, శనిశాస్త్రి రుద్ధకంఠం, ఆశీర్వచన వచనాన్ని పద్యవరసలో కీచుమంటోంది—

సగం తూలిన నాప్రక్క శుక్రుడు నా భుజాలను వేళ్లాడుతూ నిలబడుతున్నాడు.

గుండెల్లోంచి ఉబికివస్తున్న ఏడుపు నాపుకుంటూ నావంక చూస్తున్నారు రాహుకేతువులు. భూదేవి నిజస్వరూపం నా కర్థమవుతోంది. బుధుడు ద్వారపాలకు ...ంగుతున్నాడు. చంద్రుడు కళ్లల్లో ...ను తీసుకుంటున్నాడు. కుజుడు యుద్ధంలో ఓడిపోయి ఫిరంగి గుండుకు ఎదురుగా నిల్చున్న వీరుడి మొహం పెట్టేడు.

రెట్టింపు చేసుకున్న కంటిపాపలతో చూస్తున్నాను, మా సూర్యుణ్ణి పెళ్లి అనే పేరుతో పూర్తిగా మింగివేసిన ఆ మనిషిని—

నలుపుకు కూడా గంట్లు పెట్టిన ఆ భగవంతుడిమీదా, ఒడ్డూ పొడుగూ ఒకేవిధంగా పెంచిన 'విటమిన్ల' మీదా, రాతిబొగ్గును అమూల్య వస్తువును చేసిన ఈ లోకంమీదా నాకు రోత పుట్టుకువచ్చింది.

ఇంతకీ—ఆమె—

తారకాసుర సంహారానంతరం అప్సరసలు కీర్తిస్తూవుండగా భక్తకోటిని ప్రసన్నవదనయై తిలకిస్తున్న భద్రకాళి!

మా శ్రీమంతుడికంటే పదేళ్లు పెద్దదీ, లోగడ యుద్ధంలో పోగొట్టుకున్న భర్తను గలదీ, ఈమధ్యనే ఈ వూరికి దిగుమతి అయి వేనకువేలు ఆర్జిస్తున్న డాక్టరు రూపలక్ష్మి, వర్తమాన మిసెస్ శ్రీమంతుడు—

—ఒక పర్వత వయ్యారంతో మా అందరినీ చిరునవ్వు సిగ్గుదొంతరలలో ముంచుతోంది. ★





శ్రీ వత్స వారి
వైటోడెంట్
దంతక్రిములను సంహారించే పండ్లపొడి

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1